వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 27 సెప్టెంబరు 2024



## యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నిత్య కళ్యాణం వైభవంగా జరిగింది..స్వామివారి ఆలయ పురవీధుల్లో సేవను ఊరేగించారు.అనంతరం ఆలయ కళ్యాణ మండప ఆవరణలో లక్ష్మీ నరింహస్వామి నిత్య కళ్యాణం మహోత్సవం అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో మాంగళ్య ధారణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.




## ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగవ వర్ధంతి వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే): మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మంచిర్యాల జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ బోసు ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం సిరికొండ బోసు మాట్లాడుతూ భారతదేశంలో గర్వించదగ్గ గొప్ప గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం సుమారు 45 వేలకు పైగా పాటలు పాడి అందర్నీ అలరించిన గొప్ప గాయకుడని,మళ్లీ జన్మంటూ ఉంటే బాలసుబ్రమణ్యం గాయకునిగా పుట్టాలని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ఆలపించినటువంటి కొన్ని సినిమాలోని పాటలను ఆలపించడం జరిగింది. అనంతరం గాయని, గాయకులకు శాలువాతో సత్కరించి బాలసుబ్రమణ్యం మెమొంటో అందజేశారు.. ఈ కార్యక్రమంలో కళాకారులు,గాయకులు నిర్వాహకులు సిరికొండ బోస్ పుష్ప, భవాని, రజిత, జయమని, పోలు సంపత్ ,సుధాకర్, గద్దల బానయ్య, కొండకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో భారీ కొండ చిలువ కలకలం

వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 26బీ వరంగల్ నగరంలో భారీ కొండ చిలువ కలకలం రేపింది.గురువారం రాత్రి వరంగల్ మహానగర మున్సిపాలిటీ పక్కనే వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో భారీ కొండ చిలువ ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు,స్థానిక అటవీశాఖ అధికారులు సమాచారం అందించారు..వెంటనే అక్కడకు చేరుకున్న అటవీశాఖ అధికారులు స్నేక్ క్యాచర్లు కొండ చిలువను బంధించి సురక్షితంగా హన్మకొండ జంతు ప్రదర్శనశాలకు తరలించినట్లు సమాచారం. దాదాపు 15 అడుగులు ఉన్న కొండ చిలువ గతంలో అనేక సార్లు స్థానికులకు కనిపించిందని అధికారులు తెలిపారు.



## తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలు స్ఫూర్తిగా నిలిచాయి**

**- ముదిగొండ తహశీల్దార్ సునిత ఎల్జిబెత్**

ముదిగొండ (వాయిస్ టుడే): ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం (చిట్యాల) చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా తహశీల్దార్ సునిత ఎల్జిబెత్ ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది యూ.డి.సి నాగలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్,జూనియర్ అసిస్టెంట్ రవీందర్, జానీ పాషా, రమాదేవి,అబ్బాస్, ఆర్ఏ కర్ణ, సత్యానందం, ధరణి ఆపరేటర్ ప్రవీణ్,రఫీ అటెండర్లు జానీ మియా, హరిక తదితరులు ఉన్నారు.



## న్యూ లక్ష్మీపురంలో రగ్బీ శిక్షణా శిబిరం బ్రోచర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

ముదిగొండ మండల సెప్టెంబర్ 26 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురంలో ఖమ్మం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ - జూనియర్ మరియు సీనియర్ బాల/బాలికల రగ్బీ శిక్షణా శిబిరాన్ని ఈ నెల 29/09/2024 నుంచి వచ్చే నెల 01/10/2024 వరకు న్యూ లక్ష్మీపురం మసీద్ ఎదురుగా ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి గోడ పత్రికను గురువారం న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి పలు శాఖల నాయకులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 26 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గురించి ప్రధానోపాధ్యాయురాలు పిల్లలకు వివరించారు ఇందులో భాగంగా తెలంగాణ ఎంతోమంది వీరులకు వీర వనితలకు పుట్టినిల్లు అని తెలియజేశారు. అట్లాంటి వీర వనితల్లో ఒకరు చాకలి ఐలమ్మ నాటి కాలంలో పాలకులను ఎదిరించి తెలంగాణ మహిళల వీరత్వం చాటి చెప్పిన పోరాట యోధురాలు ఐలమ్మ అని వివరించారు. చాకలి ఐలమ్మ ఓరుగల్లు జిల్లా రాయపర్తి లోని కిస్టాపురంలోన ఓరుగంటి మల్లమ్మ సాయన్నల ముద్దుల కూతురై పుట్టింది రజక కులంలోన రత్నదీపమై ఊరువాడన పేరొందింది. తాను 13వ ఏటనే చిట్యాల నరసింహులు ఇల్లాలై మెట్టినింటిలోన మెరిసింది. వ్యవసాయం కూడా చేసి ఏటా పంటలు పండించి సొంత ఇంటిని కూడా నిర్మించుకున్నది. అలాంటి వీరవనితలు తెలంగాణలో ఎంతోమంది ఉన్నారని వారందరినీ గుర్తు చేసుకుంటూ వారి అడుగుజాడలలో నడవాలని వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు కె జ్యోతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**పద్మశాలి సమాజానికి మార్గదర్శకులు కొండంత అండ ఆచార్య కొండ లక్ష్మణ్**

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: బాపూజీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తెలంగాణ పద్మశాలి నేతకు జేజేలు అంటూ ఒక పాట రచన మిరియాల లక్ష్మి యాదగిరిగుట్ట జై మార్కండేయ జై జై పద్మశాలి.

సూరి నీవల్లే వెలుగై వెలిగినావయ్య
నింగిలోని చుక్క వై నిలిచినావయ్య
తెలంగాణకై పోరాటం చేసిన వయ
తెలంగాణ గెలుపుకై కలలెన్నో కన్నావయ్యా
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి జోహార్లు
తెలంగాణ పద్మశాలి నేతకు జేజేలు
పరుల కొరకు పాటు పడ్డావయ్య
పరోప కారమే చేసినావయ్య
పద్మశాలి పట్టు పరిశ్రమకు ప్రఖ్యాతి తెచ్చినా వయ్య
పద్మశాలీలకు మార్గం చూపిన వాయ్య
మా మదిలోన నిలిచినావయ్య
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి జోహార్లు
తెలంగాణ పద్మశాలి నేతకు జేజేలు
చేనేత చైతన్యం చేకూర్చిన వయ్యా
చేయి చేయి కలిపి అందరూ కదలాలని చెప్పినా వయ్య
బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేసినావయ్యా
బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతి వై నిలిచినా వయ
అందరి కోసం అహర్నిశలు శ్రమించినావయ్య
అందరి ఎదగాలని నీ ఆకాంక్షయ్య
అందరూ నిన్ను బాపూజీ అని కొనియాడినారయ్యా
మంత్రి పదవి వదులుకొని తెలంగాణ
స్వాతంత్రానికి సారధివై సమరం సాగించినావయ్య
విజయ బేరి మ్రోగించి విజయం సాధించినావయ్య
స్వాతంత్ర సమరయోధుడువై నిలిచినావయ్య
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి జోహార్లు
తెలంగాణ పద్మశాలి నేతకు జేజేలు.



## కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ కార్మికులు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**కనీస వేతనాలు పెంచి కార్మిక చట్టాలు అమలు చేయాలి**

**సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టరేట్ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయండి**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 26 2024 (వాయిస్ టుడే) : సిఐటియు మంచిర్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శ్రీరాంపూర్ లోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, శాఖల్లోని కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్, యూనివర్సిటీ నాన్ టీచింగ్, మున్సిపల్, గ్రామ పంచాయితీ తదితర స్థానిక సంస్థలు, వైద్య ఆరోగ్య రంగం, విద్యుత్ రంగం, సింగరేణి, ఆర్టిసి తదితర రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, 1979 వలస కార్మిక చట్టం పటిష్ఠంగా అమలుపర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. భూపాల్ సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల అన్ని రంగాలలో తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. 1991 నుండి అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగ భద్రత పోయి హైర్ & ఫైర్ సిస్టమ్ వచ్చింది. 2014 నుండి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేశారు. 29 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చింది. కనీస వేతనానికి గ్యారంటీ లేకుండా చేసింది. 8 గం.ఎల పనిదినానికి బదులు 12 గం.ఎల పనిదినం ప్రవేశపెట్టింది. యజమానులకు అనుకూలంగా కార్మిక శాఖను ఫెసిలిటేట్ డిపార్టుమెంట్గా గా మార్చింది.పర్మినెంట్ వ్యవస్థను, హక్కులను పూర్తిగా రద్దు చేసింది. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ విధానాలలో టెంపరరీ, డైలివేజ్, అప్రెంటీస్, పీస్ రేటేడ్, హెరీమ్ బేస్డ్ వర్కర్స్ పేరుతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్రెంటీస్లను 30% పెంచుకోడానికి అవకాశం ఇచ్చారు. ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరిట 6, 3 నెలల కాలానికి ఒప్పందం చేసిన కమిటీ ట్రైనీ వ్యవస్థను విస్తరించింది. ఆన్ జాబ్ ట్రైనీ, లాంగ్టర్మ్ ట్రైనీ, నీమ్, నెటాప్, సీటా స్కింల పేరిట, శిక్షణ పేరిట స్రైఫండ్ యిచ్చి యంత్రాల మీద పనిచేయిస్తూ ఉత్పత్తి పెంచుకుంటూ అతి తక్కువ వేతనాలిచ్చి శ్రమ దోపిడీకి అవకాశం కల్పించింది. యజమానులు కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారు. ఈ వెట్టి చాకిరీ విధానాల రద్దు కోసం పోరాడాలి. వంగూరి రాములు సిఐటియు రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వాల విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల పొందికలో చాలా మార్పులు వచ్చాయి. పర్మినెంట్ వర్కర్స్ సంఖ్య పడిపోయి నాన్పర్మినెంట్ ఎంప్లాయీస్ సంఖ్య 95% పెరిగింది. ఇందులో మహిళా వర్కర్స్ సంఖ్య కూడా 25% ఉంది. 1979 అంతర్రాష్ట్ర వలన కార్మిక చట్టం అమలు చేయాలి! తెలంగాణ రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 10 లక్షల 20 వేల మంది వలస కార్మికులు ఉన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 28న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాలడుగు సుధాకర్ సిఐటియు రాష్ట్ర నాయకులు, దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, దాగం రాజారం, దూలం శ్రీనివాస్ సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో ఐలమ్మ జయంతి వేడుకలు




ముదిగొండ మండలం సెప్టెంబర్ 26 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ దేగల సురేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రతి రేషన్ దుకాణంలో సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి

**పల్లెపొంగు రాజశేఖర్ బీఎస్పీ మాజి ముదిగొండ మండల అధ్యక్షులు**



ముదిగొండ మండలం సెప్టెంబర్ 26 వాయిస్ టుడే : గత ప్రభుత్వం వారు కేవలం రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ పేరిట సన్నబియ్యం అప్పుడప్పుడు ఇస్తూ వచ్చారు కానీ ప్రతి కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయలేదు??? ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి పేదవాడి జేబుకు చిల్లుపడేలా తాను సంపాదించిన సంపాదనలో 90% నిత్యవసర కిరాణా సరుకులకు చెల్లించాల్సి వస్తుంది??? ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అయినా.. ప్రతి రేషన్ కార్డుదారుడికి రేషన్ దుకాణంలో సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాల్సిందిగా పల్లెపొంగు రాజ శేఖర్ ప్రజల పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)డిమాండ్ చేస్తుంది.

## వేతనం బిల్ చెయ్యకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ని సస్పెండ్ చెయ్యాలి

**అతిథి అధ్యాపకులు Dr. కొండగొర్ల చంద్రశేఖర్ డిమాండ్**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 26 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళశాల లో గెస్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న %ణతీ%. కొండగొర్ల చంద్రశేఖర్ 2023-24 విద్యా సంవత్సరంలో పనిచేశారని అప్పుడు పనిచేసిన ప్రిన్సిపాల్ అవినీతిని బయటపెట్టినందుకు కక్ష్యగట్టి ఏప్రిల్, మే నేల వేతనల్లో అన్యాయం గా కోతలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పని చేస్తున్నా ప్రిన్సిపాల్ కి దరఖాస్తు పెట్టి 45 రోజులు గడుస్తున్నా బిల్ చెయ్యకుండా బదిలీ పై వెళ్లిన అవినీతి ప్రిన్సిపాల్, ప్రస్తుత ప్రిన్సిపాల్ %ణతీ%. కాంపెల్లి శంకర్ ఒక్కటై నా బిల్ చెయ్యకుండా మానసికంగా వేధిస్తున్నారని వచ్చే విద్యా సంవత్సరం కొనసాగలంటే నేను చెప్పినట్టు వినాలని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ చెయ్యకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చెయ్యాలని తెలంగాణ ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరారు..